# చిన్నకథ

# బంగారు తండ్రి ★★

"ఇదిగో చూశారా? సుభద్ర చేయించుకున్న గోవర్ధనం గొలుసు! పన్నెండు కాసులట! ఎంత ముచ్చటగా ఉందో!" అన్నది, సుశీల అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన తన భర్త రామారావుతోటి.

తన భార్య యిచ్చిన గొలుసు చూస్తూ, "పన్నెండుకాసులూవుంటుందేమో కాని, పనితనం మాత్రం చాలా మోటుగా ఉంది. సుభద్ర నాజూకైన మనిషి, ఇంత మోటు గొలుసు ఆమె మెడ కంటే, లేగదూడకు గొడు గేడెకు వేసే 'కన్నీరాడు' తగిలించినట్టుంటుంది." అన్నాడు రామారావు. సుశీల రెచ్చిపోతూ, "మీదంతా, విపరీతమతం. మీకు చేతకాకపోయినా, ఎదుటవాళ్లు చేసేదానిని చూసి చెక్కిరించడం, మీకు పుట్టుకతో వచ్చిందే!" అన్నది సుశీలన గబగబా. భార్యకు కోపం వచ్చిందని రామారావు గ్రహించుకున్నాడు. శలోక్తుల్నీ, సరోక్తుల్నీ అర్థం చేసుకునే సూక్ష్మగ్రాహి కాదు సుశీల. ఆమెకు కోపం ఎప్పుడూ ముక్కున వుంటుంది. సుశీలకు కోపం తెప్పించి, తర్వాత ఆమెను లాలించి నవ్వించడం రామారావుకి చాలా సరదా.

"ఎందుకంత కోపంవచ్చింది? ఇప్పుడు నేనేమన్నాను? సుభద్రా, నువ్వూ నాజూకయిన మనుషులు! మీరు చేసుకునే నగలు కూడా నాజూగ్గా ముచ్చటగా వుండాలి. అప్పుడు ఆ నగలకే అందం వస్తుంది. ఇప్పుడు యీ గొలుసు పనితనం బాగోలేదు. బంగారం మంచిదే! ఇలాంటి గొలుసు పనినేనే చేయిస్తే, మద్రాసువెళ్లి చేయించి వుండేవాణ్ణి. ఉరంతా విరగబడి చూసేవాళ్లు!" అన్నాడు రామారావు. "కబుర్లుమాత్రం చెబుతారు, ఒకటీ కార్యరూపంలోకి రాదుగాని." అన్నది సుశీల.

"ఒక్క సంవత్సరం తిరక్కుండా, నీకు గోవర్ధనం గొలుసు చేయించకపోతే నన్ను మారు పేరుతో పిలు."

"నామీద ఒట్టు వేసుకోండి!"

"నిజం."

"చూస్తానుగా, మీమాట ఎలా నిలుపుకుంటారో! మీకేం తెలుసు, నేనడిగేసాటుకు? ఈ మొండి మెడతోటి సాటివారిలో తిరగలేకపోతున్నాను. మొన్న కామాక్షమ్మగారింటికి వేరంటానికి వెళ్లితే ఆమె ఏమన్నదో తెలుసా?"

"ఏమంది?"

"ఏమే? సుశీలా? నీ మగడు నెలకు వందరూపాయల జీతం తెస్తున్నాడుగదా! పైగా కథలు రాస్తాడు; కవిత్వాలల్లుతాడు, అదంతా ఏం చేస్తున్నావే, మెళో రెండు కానుల గొలుసైనా చేయించుకో కుండాను? అన్నది కామాక్షమ్మ"

"అందుకు నువ్వేమన్నావు?"

"ఏమంటానూ? చచ్చినంత పనయింది. ఒక్క నిముషం నోటంట మాట రాలేదు. కాస్త తమాయించుకొని, కుటుంబానికి ఏదో ఖర్చుపోతూంది అత్తయ్యా! చుట్టాలు వచ్చి పోయే కొంపకి ఏం మిగులుతుంది? అందులోనూ వారుకూడా ఖర్చు మనిషియే! అన్నాను ఏమీ అనలేక." అన్నది సుశీల

"అయితే, నువ్వు తప్పించుకొని నామీద నన్నమాట!"

"నే నెమన్న అబద్ధం చెప్పానా, మీరే చెప్పండి ఇంట్లో కాఫీ చేస్తూండగా, హోటలుకు వెళ్ళి నేను కాఫీలు తాగుతున్నానా? రోజూ అర్ధరూపాయికి తక్కువ కాకుండా సిగరెట్లుకాలుస్తున్నానా? పెళ్లాం, బిడ్డలతో సంసారం చేసుకొంటూన్న సాధారణ కుటుంబీకులు రోజుకు రూపాయి అనవసరంగా ఖర్చుపెడితే ఇంక ఆ కాపురం, ఎలాగ ముందుకు వస్తుందో మీరే చెప్పండి!" అన్నది సుశీల

రామారావు ఒక్క నిముషం ఆగాడు. భార్య వాదంలోని యదార్థం అతని కళ్లకు కట్టినట్టనిపించింది. "అవును సుశీ! ఈ రోజు మొదలు నేను కాఫీ హోటలుకి వెళ్లను. సిగరెట్లు వాడకం కూడా తగ్గించేస్తాను. నెలకు పాతిక రూపాయల చొప్పున బ్యాంకిలో వేస్తాను. సంవత్సరానికి మూడు వందలు మిగుల్తాయి. మూడు సంవత్సరాలలో నీకు గోవర్ధనం గొలుసు! ఏం?" అన్నాడు రామారావు. సుశీలకు ఎంతో ఆనందమయింది. ప్రేమపూర్వకంగా, రామారావు దవడ మీద అతి సున్నితంగా ఒక చిన్న చపేటా వేసి లోనికి వెళ్తూ, "కబుర్లు పెట్టుకూర్చున్నారు. ఫలహారం చెయ్యరా?" అన్నది. "ఓ! సిద్ధం!" అన్నాడు రామారావు. అతను చావిడిలో ఈజీ ఛైరులో కూర్చుండగా, సుశీల ఒక ప్లేటుతో ఉప్మా, ఒక గ్లాసుతో కాఫీ తెచ్చి అతని ముందు వున్న చిన్న బల్లమీద పెట్టింది. అతను ఉప్మా తింటుండగా రెండేళ్ల పిల్లవాడు రామూ తప్పటడుగులు వేసుకుంటూ తండ్రి దగ్గరికి వచ్చాడు. దగ్గరకువచ్చిన కొడుకుని తన ఒళో కూర్చోబెట్టుకుని, అతనికి రామారావు ఉప్మా తినిపిస్తున్నాడు.

"వాడికి ఆట్టే పెట్టకండి, అసలే ఒంటో బాగో లేదు." అన్నది సుశీల.

"వాడుతినకుండా, నే నెల్లా తినగలను సుశీ?" అన్నాడు రామారావు. సుశీల యింకో కుర్చీ దగ్గరకు లాక్కొని తమపాకులకు సున్నం రాస్తూ, "మన రామూ, ఏ పని చెయ్యెద్దంటే ఆ పనే చేస్తూన్నాడండి! మొన్న చేయించిన ఉంగరం ఈవేళ పారేసేవాడే! చేతిని ఉన్న ఉంగరం తీసేసుకుని లక్కపిడతలో పెట్టి పైతెగరవేస్తూ కూర్చున్నాడు. నేను ఆ వుంగరం లాక్కొని పెటో పెట్టేస్తే పెట్టెతీస్తావా, లేదా అని పెట్టెక్కి కూర్చున్నాడు. నేను ఉంగరం తీసి ఇవ్వలేదు. అందుకనే, నామీద ఫిర్యాదు చెయ్యడానికి మీ దగ్గరకు వేరాడు." అన్నది. రామూ, సుశీలవేపు వేటుతో చూపిస్తూ వచ్చిరాని మాటలతో ఏదో అనబోయాడు. రామారావు పిల్లవాడ్ని ముద్దులాడుతూ, "సుశీ! వీడుడిస్టీ కలెక్టరవుతాడే! అప్పుడు నీకు మెడ తిరగనన్ని గొలుసులు!" అన్నాడు.

"అ! తండ్రి చేయించడం అయింది, ఇంక కొడుకు చేయించాలి! ఆ మాత్రం ప్రయోజకుడైనప్పుడు వాడి పెళ్లానికి వాడే చేయించుకుంటాడు.

"సుశీ! వీడిది అచ్చు నీ పోలిక!"

"గుణాలుమాత్రం మీవి?"

రామారావు కొడుకుని భార్యకు అందిస్తూ ఆమె బుగ్గ చిదిమాడు. సుశీల కొడుకునెత్తుకొని ముద్దులాడుతూ లోనికి వెళ్లిపోయింది.

ఆవేళ రాత్రి సుశీలకు తనగోవర్ధనం గొలుసు చేయించుకొని మెళో్లో వేసుకున్నటు కల వచ్చింది. ఇరుగు పొరుగు అమ్మలక్కలంతా ఆ గొలుసు చూడడానికి వచ్చినట్టూ, సుశీల ఎంత అదృష్టవంతురాలమ్మా అని అందరూ తనని అభినందించినట్టూ, ఆవేళ తాను తన భర్తతోటి బీచికి షికారు వెళ్లినట్టూ, బీచిలో వున్నవాళ్లు చిన్న పెద్దా, ఆడ మగ వివక్షత లేకుండా, అంతా తన మెడ వంకే చూస్తున్నట్టూ, బీచిలో తాను హంసలగ అందరిలోనూ నడుస్తూంటే, తన భర్త ఎంతో సంతోషపడినట్టూ ఆమెకు కలలో అనిపించింది.

* * *

రామారావు సాధారణ కుటుంబంలో పుట్టాడు. కష్టపడి చదివి, బి. యే. ప్యాసయ్యాడు. తలిదండ్రులదిగిని, మరి ఏవిధమైన ఆస్తిగాని ఆతనికి లేదు. పట్టభద్రుడవగానే తాలూకాఫీసులో గుమాస్తాగిరి దొరికింది.

విద్యావంతుడూ, బుద్ధిమంతుడూ అయిన రామారావుకు కట్నమిచ్చి పిల్లనిచ్చి పెళ్లి చేయడానికి చానమంది సిద్ధమయ్యారు కాని రామారావు తన పెళ్లి విషయంలో తొందరపడలేదు. కట్నం తీసుకోడానికి అసలే ఇష్టపడలేదు. తనకు నచ్చిన పల్లెటూరిపిల్లని చేసుకుందామని అతను నిర్ధారణ చేసుకున్నాడు.

పురుషోత్తమరావుగారు బ్రతికి చెడ్డ మనిషి. ఆయనతండ్రి చేసిన అప్పులకు ఆయన హామీలోనే ఆయన ఆస్తి నలుముఖాలా పోయింది. దానికితోడు ఆయనకు ఏడుగురు ఆడపిల్లలు పుట్టారు. ఐదుగురు పిల్లలకు పెద్ద పెద్ద కట్నాలిచ్చి ఔనన్న సంబంధాలు చేశాడు. సుశీల ఆరవది. ఆమె పెళ్ళీడుకువచ్చేసరికి పురుషోత్తమరావుగారి పరిస్థితి చాలా ఆధ్వాన్నంగా వుంది. ఇంక అప్పులు పుట్టేదారి ఆయనకు కనిపించడం లేదు. ఎలాగయినా పెద్ద సంబంధం చేద్దామని ఆయన ఎంత సతమతమయినా ఆయనకు దారి కనుపించింది కాదు. అలాంటి పరిస్థితులలో రామారావు అతని కంటికి కనిపించాడు. అతనితెలాగయినా సుశీలనిచ్చి పెళ్ళిచేద్దామని పురుషోత్తమరావుగారు ఊహించుకున్నారు. ఆయన తన అభిప్రాయాన్ని తనభార్యకు చెబితే, ఆమె సరే అన్నదికాని "కట్నం మాట?" అన్న దామె.

"కట్నం పుచ్చుకోడట పిల్ల నచ్చితే :"

"ఎక్కడో సత్యకాలం మనిషిలాగున్నాడు" అన్నదామె.

'ఇప్పుడు చదువుకుంటున్న వాళ్ళు కట్నాలు పుచ్చుకోడం లేదు."

ఇంగ్లీషు చదివినవాళ్ళు భర్తు పారానికి ఇంత, మెట్రిక్లేషన్ పాసయితే ఇంత; ఫేలయితే ఇంత, బియేకి ఇంత—అని ఏవేవో రేట్లు నిర్ణయించుకున్నారట!

"అవన్నీ పూర్వకాలం మాటలు! ఆ రోజులు మారాయి."

"అయితే పెళ్ళి భాయం చేయండి! మళ్ళీ ఎవళ్ళ బుద్ధులు ఎలా మారుతాయో!"

"పిల్లని పిల్లవాడికి చూపించాలి! అతనికి నచ్చాలి! అప్పుడు ముహూర్తం నిశ్చయించాలి!"

"మూడు లోకాలూ గాలించినా మన పిల్ల లాంటి కుందనం బొమ్మ అతనికి దొరుకుతుందా పిచ్చిదానా! మనపిల్ల మనకు ముద్దుగాని ఎదట వాళ్ళకి నచ్చద్దూ? వచ్చి చూసుకుంటాడుగా." అన్నారు పురుషోత్తమరావుగారు.

మాటలయిన వారం రోజులు గడవకుండానే రామారావు పురుషోత్తమరావుగా రింటికి వచ్చి కాబోయేభార్యని చూసుకున్నాడు. అతనికి నచ్చింది. ఆవేళే ముహూర్తంకూడా నిర్ణయించేశాడు.

రామారావు అభ్యర్థనవల్ల నైతేనేం, పురుషోత్తమరావుగారి కుటుంబ పరిస్థితులవల్ల నైతేనేం, పెళ్ళి చాలా నిరాడంబరంగా జరిగింది. ఆ పెళ్ళికి రామారావు తరపున ఒక్కళ్ళూ పెళ్ళికి రాలేదు. పెళ్ళికి వచ్చిన బంధువులంతా పెళ్ళి కూతురు వేపు వాళ్ళే! సుశీలఅంద్దానికి తగ్గవాడని కొందరూ, పురుషోత్తమరావుగారిముందు అల్లుళ్ళలాగ ఆస్తివంతుడు కాకపోయినా, విద్యావంతుడని కొందరూ రామారావుగురించి అక్కడికి వచ్చిన బంధువులంతా అనుకున్నారు. అనురూప గుణ విద్యావంతుడు తనకు భర్త ఐనందుకు సుశీల మురిసిపోయింది. ఆమె తల్లి తన కూతురికి తగిన మగడు దొరికినందుకు పొంగిపోయింది

పెళ్ళయిన ఆరు నెలలకే సుశీల కాపురానికి వెళ్ళింది. రామారావుకి భార్య అంటే ఎంతో ఇష్టం. సుశీలకు కూడా భర్తమీద చాలా ప్రేమ ఇద్దరి అన్యోన్యం సీతారాముల అన్యోన్యం లాంటిదని ఇరుగు పొరుగువా రనుకొంటూంటారు. వారికి పెళ్ళయి ఐదేళ్ళయినా, రెండేళ్ళ వయసుగల రామూ ఒక్కడే వారి సంతానం. తన భర్తతోటే గుమాస్తాగాఉన్న రాఘవరావుభార్య సుభద్ర తన పొరుగునే కాపురం చేస్తూంది. ఆమె ప్రతియేటా ఏదో పెద్ద వస్తువును చేయించుకొంటూనేఉంది. దానితో సుశీలకు కూడా నగల మీదికి మనసు పోయింది. అదీకాకుండా తన అక్కలందరికీ నగలున్నాయి. తనకు కూడా ఏదో నగ ఉండాలని ఆమెకు బుద్ధిపుట్టి అప్పుడప్పుడు తన అభిలాషను భర్తకు చెబుతూండేది.

తనభార్య ముచ్చటతీర్చాలని రామారావు ఎంతో అభిలాష పడుతూండేవాడు. కాని, అది అతనికి తల మించిన పనయింది. తనకి "అప్పర్ డివిజన్ గ్రేడ్" వచ్చాక జీతం పెరుగుతుందనీ, అప్పుడు తన భార్య కోరిక తీరుద్దామనీ అతను అనుకున్నాడే కాని, తనికి అప్పర్ డివిజన్ గ్రేడు రామాలేదు, అతని భార్యకు వస్తువులు అమరాలేదు. ఇప్పుడు దొరుకుతూన్న నంద రూపాయలూ ఏనెల కానెలే వెళ్లిపోతున్నాయి.

తనకి వస్తువులు చేయించలేదని వంతం వహించి తన భర్తకు సపర్యలు చెయ్యడం మాత్రం సుశీల మానుకోలేదు. అతనంటే ఆమెకు పంచప్రాణాలూను.

* * *

రామారావు ఆఫీసునుంచి రాగానే, చావిడిలో ఈజీచైరులో కూర్చుని, అక్కడే లక్కపిడతలో అడుగుకొంటూన్న రామూని ఒళో్ళ కూర్చోబెట్టుకొని ముద్దులాడుతూండగా, సుశీల ఒక చేతో్ల కాఫీగా న్ను,చురోచేతో్ల సిట్టుకు నవ్వి అతనికి ఎదురుగా ఉన్న బల్లమీద పెట్టింది. రామారావు కాఫీ తాగుతూ —

"ఉత్తరం ఎక్కడనుంచి వచ్చింది?"

"మా నాన్న రాశాడు."

"ఏమిటి కథ?"

"మావెళ్లలు ఊళ్ళిళ పెద్దమనిషయిందటట!"

"అయితే, బూర్లు తగిలాయన్నమాటే!"

"వెళితే కదూ!"

"ఏం?"

"ఈ బోసి మెడతోటి నలుగురులోనూ ఎలా తిరగ్గలను? అందులోనూ రాక రాక వచ్చినవి నలుగురూ చూడ్డానికి వస్తారాయే!"

"అదా? అందేదుకనే శుభకార్యం వచ్చినప్పుడు కూడా పుట్టినింటికి వెళ్ళడం మానుకోవడం? అందరికీ నగలుంటాయా? నీకు నేనొక నగ, మన బంగారు తండ్రి రామూ ఒక నగనూ," అన్నాడు రామారావు చలోక్తిగా.

"మీకు వెక్కిరింపూ వేళాకోళంగానూ ఉంది. బోసి మెడతో ఉన్న నన్ను చూసి అక్కడికి చేరిన వాళ్ళంతా నన్ను కాకులు పొడిచినట్లు పొడుస్తారు" అన్నది సుశీల.

## రచన
## వంటెత్తు

ఆమెకు కోపం వస్తుందని రామారావుకి తెలుసు. కాస్సేపు ఊరుకొని, "అయితే, ఏం చేద్దాం?" అన్నాడు జాలిగా. సుశీల తడుముకోకుండా, "వెళ్ళడం మానుకోవడమే!" అన్నది.

"సుశీ! తప్పుగా ఉంటుంది సుమా!" అన్నాడు రామారావు.

"మరేం భయం లేదు. ఏదో పని ఉండి రాలేకపోయిం దనుకుంటారు."

"నగలు లేకపోయినందుకు, శుభకార్యాలకు వెళ్ళడం మానుకోవడం నే నెక్కడ చూడలేదు."

"ఇక్కడ చూశారుగా!" అని సుశీల అనగానే, రామారావు ఇంక మాటాడ లేకపోయాడు ఆట్టే. మాటాడితే ఆమె రెచ్చిపోతుందని అతనికి భయం. భార్య మనను చికాకుగా ఉన్నందుకు ఆవేళ అతనికి అన్నం సహించిందికాదు. భర్త ఆవేళ సరిగాభోజనం చెయ్యనందుకు సుశీల లోలోప తన మొండితనానికి నొచ్చుకున్నది. తనలో తానే పశ్చాత్తాప పడ్డది. భర్తకు తమలపాకులు అందిస్తూ—

"వెళ్తానండి!" అన్నది.

"నిజంగా!"

"నిజమే!"

ఆమె మాటలతో రామారావు నీరసమంతా వదిలిపోయింది. భార్య బుగ్గమీద చిటికవేసి "సుశీ! నాకు ప్రమోషన్ వచ్చాక తప్పకుండా గొలుసు చేయిస్తాను. అందాకా కాస్త ఓపిక పట్టు" అన్నాడు ఆనందంగా.

"అలాగే లెండి; కాని, నేను రోపే వెళ్ళాలి! మళ్ళీ నేను తిరిగి వచ్చేసరికి వారం రోజు అవుతుంది. అందాకా మీరు హోటల్లో భోజనం చేస్తూ ఉండగలరు కదూ?"

"ఓ!"

"సుభద్రని గొలుసు ఎరువు అడుగుతాను."

"ఎంతయిందని ఎవరన్నా అడిగితే ఏమంటావు?"

"నాకు తెలీదూ; మా వారి నడగ మంటాను"

ఇద్దరూ కిలకిలా నవ్వుకున్నారు. ఆమర్నాడే సుశీల, రామూని తీసుకొని తన పుట్టినింటికి వెళ్ళిపోయింది.

వారం రోజులు గడవకుండానే సుశీల తిరిగి వచ్చేసింది. విడిచిన చీరమీద గొలుసుపెట్టి స్నానంచేసి మళ్ళీ వచ్చేసరికి తాను పెట్టిన చోట గొలుసు లేదు. ఇల్లంతా వెతికింది కనిపించలేదు. గదిలో రామూ తప్ప ఎవ్వరూ లేరు. ఎవరూ ఆ గదిలోకి రాలేదని ఆమెకు తెలుసు! రామూ మంచం మీద పడుకుని తోవలో సుశీల కొనిపెట్టిన బూరను ఊదుకొంటున్నాడు. సుశీలకు మతి పోయింది. ఆ గొలుసు తనది గూడా కాదాయె! సుభద్రకు ఏమని చెప్పి ఆమెని ఒప్పించాలి? తన భర్త ఏమనుకుంటాడు? ఇలాంటి ఊహలన్నీ ఆమెకు కలిగాయి. గదిలో ఉన్న చాపమీద వెక్కి వెక్కి ఏడుస్తూ పడుకున్నది. రామారావు ఆఫీసునుంచి వచ్చి భార్యవచ్చినట్టు తెలుసుకొని సంతోషంతో గదిలో ప్రవేశిస్తూ "సుశీ" అని చాపమీద పడుకుని ఏడుస్తూన్న తన భార్యనుచూసి తెల్లబోయాడు. అతని ఆనందమంతా పటాపంచలయిపోయింది. భార్య దగ్గర కూర్చొని ఆమె వీపు తట్టుతూ, "సుశీ!" అన్నాడు. ఆమె శోరున ఏడ్చింది. "కారణం, నాతో చెప్పవూ?" అన్నాడు రామారావు. సుశీల మెల్లగా పైకి లేచి, "నేను నీకు భార్యగా ఉండడానికి తగను. నేను మొండిదాన్ని, రాక్షసిని. నాకు ఆత్మహత్యే శరణ్యం!" అన్నది.

"ఏం జరిగిందో చెప్పు?"

"చెప్పేదేవుంది? కొంప మునిగింది!"

"అబ్బా! చెబుదూ. సస్సు చంపకే!"

"గొలుసు పోయిందీ!"

"అయితే ఏంటి? ఎక్కడ?"

"ఇక్కడే! ఈ గదిలోనే! ఇప్పుడే!"

"ఎవరన్నా వచ్చారా?"

"ఎవ్వరూ, రాలేదు; నేనూ, రామూతప్ప."

"అయితే, ఎలాపోయిం దంటావు?"

"ఏమో! ఆ భగవంతునికి తెలుసు."

భార్యాభర్తలిద్దరూ మళ్ళీ ఇల్లంతా వెతికారు. ఎక్కడా గొలుసు దొరికిందికాదు. ఆ రాత్రి వంట చేసుకోలేదు. రామూ, రెండు బిస్కట్లుతిని, నిద్రపోయాడు.

* * *

ఆమర్నాడు ప్రొద్దుట రామారావు కాఫీ హోటలునుంచి పంపారాలుతెచ్చి భార్యను తిన మన్నాడు. ఆమె తిననన్నది. "సుశీ! అలా విచారించి ఏంలాభం? ఏదోవిధానం ఆలోచించాలి! అన్నిరోజులూ మనవేనా? మనుషులికి కష్టాలూ వస్తూంటాయి! వాటిని తట్టుకొని, నిలిచివ్వాడే అతను మనిషనిపించుకుంటాడు; లే! విచారించుకు నెలకు అరవైరూపాయలుచొప్పున పొగుచేస్తే సంవత్సరంలో సుభద్రకు కొత్త గొలుసుచేయించి యివ్వొచ్చు. నువ్వు ఇప్పుడే సుభద్రదగ్గరకి వెళ్ళి ఆమెను ఒప్పించు." అన్నాడు రామారావు.

"మనం నెలకి అరవైరూపాయలు ఎలా పోగు చేయగలం?"

"అదంతా, నీకెందుకు? నువ్వువెళ్ళి ముందు సుభద్రని ఒప్పించు." అన్నాడు రామారావు.

సుశీల, సుభద్ర యింటికివెళ్ళి జరిగిందంతా చెప్పింది. సుభద్ర చాలానొచ్చుకుంది. జరిగిందానికి విచారపడొద్దని ఆమె సుశీలను ఓదార్చింది. సుశీలకు కాస్త ధైర్యం కలిగింది. ఇంటికివచ్చి భర్తతోటి ఈ విషయం చెప్పింది. అతను మందహాసం చేశాడు.

మర్నాడునుంచి, రామారావు పెందలాడే ఇంట్లో కాస్త కాఫీతాగి, ప్రొద్దుట ఏడుగంటలకే బయటకు వెళ్ళిపోయేవాడు. మళ్ళీ పదిగంటలకు ఇంటికివచ్చి భోజనంచేసి ఆఫీసుకి వెళ్ళేవాడు. ఇదివరకుమల్లే సాయంత్రం ఇంటికి రాకుండా రాత్రి పదిగంటలకు ఇల్లుచేరుకునేవాడు. "ఏం? ఇంత ఆలస్యంగా యింటికి వస్తున్నారు?" అని ఆమె అడగలేకపోయింది. పూర్వంలాగ ఆమె రామారావుతో కలివిడిగా మాటాడలేకపోతూంది. ఆతనుకూడా ఆమెతోటి అధికంగా మాటాడ్డం మానుకున్నాడు. ఇంచుమించు ఇద్దరూమౌనవ్రతం చేస్తూనే రోజులు దొర్లించేస్తూన్నారు. నెల అవగానే, రామారావు తనజీతం వందరూపాయలూ ఒక్క దమ్మిడీఅయినా ఇర్చుచేయకుండా తన భార్య కిచ్చాడు. దానితో, తన భర్త సిగరెట్లు కాల్చడం, కాఫీహోటలుకి వెళ్ళడం మానుకున్నాడని ఆమె గ్రహించుకున్నది. తనభర్త తనగురించి యింత త్యాగం చేయవలసివచ్చిందిగదా అని ఆమె ఒక్క నిట్టూర్పు విడిచింది.

నాలుగు నెలలు గడచిపోయాయి. ప్రతినెలా రామారావు వందరూపాయలూ సుశీలకు ఇచ్చేస్తూన్నాడు. ఒకనాడు ఇంటో ఉన్న వెండి కుంకుమ భరిణె కనిపించిందికాదు. ఇల్లంతా వెతికినాక దొరికింది. తన భర్తతోటి చెప్పింది. ఎందుకు పోయిందని అతను భార్యను అడగలేదు.

ఆరునెలలు గడిచాయి. సుశీల పైటపీన్ను పోయింది. తన అక్క ఒక కానుబంగారంతో, తన పెళ్ళినాడు చేయించియిచ్చినపీన్నది. సుశీల మనసు కలతపడ్డది. ఈ సంగతి తన భర్తకుచెప్పి ఇంకా అతనిమనసుపాడుచేయడంఆమెకిష్టంలేకపోయింది. కాని, చెప్పకుండా ఉండలేకపోయింది. రామారావు ఆమె మాట వినిపించుకోనేలేదు.

ఎనిమిదినెలలు గడిచాయి. రామారావు చొక్కా గుండీలు పోయాయి. అని కానుబంగారంతో చేయించుకున్నవి. వాటికోసం అతను ఇల్లంతా వెతికాడు. దొరకలేదు. ఉస్సురని ఉరుకున్నాడు. ఈ వస్తువులు పోవడానికి కారణమేమిటో అతనికి తెలీడంలేదు. "ఈ ఇంటో దెయ్యముందని సుభద్ర చెప్పింది నిజమేనండి!" అన్నది సుశీల. "దెయ్యమే ఉంటే, బిందెలూ, చెంబులూ ఎందుకు దొంగిలిచడంలేదు?" అనిరామారావు అన్నప్పుడు సుశీల సమాధాన మీయలేకపోయింది.

పదినెలలు గడిచాయి. సుశీల లోలకులు కమ్మలతోనూ పోయాయి. ఆమె మనసు క్రుంగిపోయింది. ఆ విషయం భర్తకు తెలిపితే అతను మెచ్చుకుంటాడని చెప్పలేదు. రామారావు ఆమె బోసిచెవులుచూసి "కమ్మ లేవి?" అన్నాడు. సుశీల దిగాలుపడిపోయి, "పోయాయి" అని ఊరుకున్నది ఆమె కళ్ళంట జలజల కన్నీళ్ళుకారడం రామారావు చూసి ఇంక ఏమీ మాటాడలేకపోయాడు. "ఇంకా మనం కూడా పోవాలేమో!" అని అతను ఆఫీసుకి వెళ్ళిపోయాడు. సుశీల రూపంకూడా మారిపోయింది. "ఏవమ్మా! ఇలా అలుసోతున్నావు, రోజు నీతోటోడుకుని సుశీల ఎట్టరాని ఆనందంతో బయటకువెళ్ళింది.

అని ఆమె సమాధానం చెప్పి ఊరుకొంటూంది.

పన్నెండునెలలు గడిచాయి. "ఇదిగో! గొలుసు చేయించాను." అని రామారావు సుశీల చేతికి గోవర్ధనం గొలుసు ఇచ్చాడు. సుశీల ఎక్కడలేని ఆశ్చర్యంతో, "ఇదెలాగ వచ్చిందండీ?" అన్నది.

"దొంగతనం చేశాను."

"అబ్బా! చెబుదురూ నన్ను చంపక!"

"ఈ సంవత్సరంనుంచీ, నేను మెట్రిక్యులేషన్ పరీక్షకు వెళ్ళే కుర్రాళ్ళకు ప్రయివేట్లు చెబుతూ నెలకు ఆరవై రూపాయలచొప్పునగడించి బ్యాంకిలో వేస్తూ డబ్బు పోగుచేసి, ఈ గొలుసు చేయించాను." అన్నాడు రామారావు. తాను చేసిన తప్పునుగురించి, తన భర్త ఈ సంవత్సరం నుంచీ ఎంత కష్టపడ్డా ఆమె ఊహించుకున్నది. ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి. రామారావు గొలుసు తన భార్యమెళో్లవేసి "సుశీ! నీమెళో్ల ఉంటే ఈ గొలుసుకే అందంవచ్చింది." అన్నాడు.

"మనకి అంత అదృష్టమా?"

వచ్చే సంవత్సరం, నీకుకూడా ఒక గొలుసు చేయిస్తాను." అన్నాడు రామారావు. సుశీల భర్త వంక జాలిగా చూసింది. ఇద్దరూ కలిసి గదిలోకి వస్తూండగా, రామూ వారివెనుకనే వచ్చాడు. రామారావు విప్పిన చొక్కాకున్న పార్కర్ పెన్ను తీశాడు. లాక్కుంటే ఏడుస్తాడుకదా! అని రామారావు ఊరుకున్నాడు. తల్లిదండ్రు లిద్దరూ మాటలసందడిలో ఉండగా, రామూ ఆ పెన్నుని గదిమూలనున్న ఎలుకకన్నంలో పారేశాడు. కొడుకు చేసినపనిని రామారావు కళ్ళారాచూశాడు. "సుశీ! అలా చూడు మన రామూ ఏం చేస్తున్నాడో! పెన్ను ఎలుక కన్నంలో పారేసి, పారిపోతున్నాడు!" అన్నాడు రామారావు. సుశీల రామూని మందలించబోయింది. కాని, రామారావు ఆమెని వారించాడు.

రామారావు, పెన్నుకోసం గునపంతెచ్చి త్రవ్వతం మొదలుపెట్టాడు. సుశీలభర్త ప్రక్కనేకూర్చుంది. రామూ, తాను చేసిన తప్పుపనికి భయపడుతూ గడప అవతల కూర్చొని తల్లిదండ్రులకేసి చూస్తున్నాడు.

రామారావు కన్నం పెద్దదిచేసి దాంట్లో చెయ్యి పెట్టి, వెండి కుంకుమభరిణెను బయటకు తీశాడు సుశీలా రామారావులు ఆశ్చర్యపోయారు. అతను మళ్ళీ కన్నంలో చెయ్యిపెట్టి, కమ్మలతోఉన్న లోలకులను తీశాడు. ఇద్దరికీ ఆశ్చర్యమూ, ఆనందమూ మితిమీరిపోతూంది. గుండీలూ, పెన్నూ పెట్టపీన్నూ దొరికాయి. వారిద్దరి ఆనందమూ పట్టపగ్గాలులేకుండా సాగిపోతూంది. తర్వాత తర్వాత చిన్నచిన్న లక్కపిడతలూ, మేకులూ రాగితాముక్కలూ దొరికాయి. రామారావు ఇంకా లోతుగా చెయ్యిదూర్చి నలువేపులా బాగాత్రిప్పగా అతనిచేతికి ఏదో గట్టిగా తగిలింది. పైకితీశాడు. వారిద్దరి ఆనందానికి హద్దు లేకపోయింది. సంవత్సరంక్రితం సుభద్రదగ్గర ఎరువుపుచ్చుకొన్న గోవర్ధనంగొలుసది. ఇద్దరి చూపులూ, రామూవేపు పరిగెత్తాయి. క్రిందపెట్టిన ప్రతివస్తువునీ అతనే, ఈ కన్నంలో పారేస్తున్నాడని భార్యాభర్తలు గ్రహించుకున్నారు. "నేను చెప్పానా, నీ కొడుకు నీకు నగలు చేయిస్తాడని?" అన్నాడు రామారావు పట్టరాని ఆనందంతో. సుశీల కొడుకుని ఎత్తుకొని ముద్దులాడుతూ, నా బంగారుతండ్రి నాకు గొలుసు చేయించాడు. డిస్టింక్షన్లో పాసయ్యాక ఇంకా ఎన్ని నగలు చేయిస్తాడో!" అని సుభద్రగొయిను, సుభద్ర కిచ్చేసివస్తాను." అంటూ రామూని ఎత్తుకొని, మెళో్ల కొత్త గొలుసునేసుకొని, పాతగొలుసు తీసుకొని సుశీల ఎట్టరాని ఆనందంతో బయటకువెళ్ళింది.


అమెరికన్ యూనివర్సిటీలో పట్టం పొంది, అమెరికాలో పర్యటిస్తున్న విదేశీయ విద్యార్థినులకు ఇండియానాపోలీస్‌లో సన్మానం చేయబడినప్పటి ఫొటో. మిస్ సావిత్రి ఖేతాన్ (కాన్పూరు) ఈ ఫొటోలో కలదు.



మీ గృహమునకు నూతన శోభ!



జంకార్ రేడియోలు

* అందమైన వాల్‌నట్ క్యాబినెట్లు

* ప్రస్ఫుటమైన శబ్ద గ్రహణం.

* సులభమైన ట్యూనింగు కలిగి దీర్ఘ కాలం పని చేయును.

తయారు చేయువారు: ఇండియన్ ప్లాస్టిక్సు లిమిటెడ్, బొంబాయి.

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: టెరిటోరియల్ ఏజన్సీస్,

పి. బి. 373, విజయవాడ - 2.

(పాతిన్యాయము లేని చోట్లలో యేజంటు కావలెను.



SCREEN

(The most popular English Film News Paper.)

ఈ వారం సంచికలో

నెహ్రూ ఫిలిం చూపించడాని నిరాకరణ—కొలంబో సంఘటన

* * *

కారాగారం నుంచి ఫిలిం స్టుడియోకు—డైరెక్టర్ సుబోధ్ ముఖర్జీ జీవితం

* * *

భారత చలన చిత్రాలలో నృత్యం—ఉదయ శంకర్ ప్రసంగం.

* * *

ఎవరో చెప్పండి? నం. 24 క్విజ్ ఫలితాలు

* * *

ప్రపంచ మార్కెటు సంపాదించడానికి ప్రయత్నం — ఏ. వి. ఎం. వారి పథకం.

* * *

చిత్రాలు—వైజయంతిమాల చురోహారమైన నాట్య భంగిమ (ముఖపత్రం) దేశ త్రిమ్మరిని సంస్కరించే చిత్రం.

వెల. నాలుగు అణాలు

పాఠకులు సరుకు కావలసిన కాపీలకు లోకిలో ఏజంట్లవద్ద అడ్డుపు యివ్వండి. లేదా నూతన వాయులు.

సర్క్యులేషన్ మేనేజరు,

"స్క్రీన్"

మద్రాస్ పేపర్ హౌస్, సాయిబాబా డాక్, కొలంబో, శ్రీలంక.


## సాహిత్యగోష్ఠి

# "అంచు" అంటే అర్థమేమిటి?

'అంచు' శబ్దమును విశేష్యముగా, అంచల శబ్దమునకు వికృతిగా నిఘంటువులు చెప్పుచున్నవి. దానికి కొన్ని యర్థము లిచ్చి యున్నవి. కాని యే నిఘంటువేనియు శబ్దరత్నాకరము గాని, వాచస్పత్యము గాని, వామన నిఘంటువు గాని, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు గాని భారత ప్రాకరణీ కార్థములను దెలిపియుండలేదు. ఇట్లగుట అంచు = ఐండికంటియాకు-అని శబ్ద రత్నాకరకారుడు చ